# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 49    క్రిష్ణా, గురువారం 13- 11 - 2025    పేజిలు : 4    వెల. 2 /-







## ఇమామ్-మౌజన్ ల గౌరవ వేతనాల కోసం రూ.90 కోట్లు మంజూరు..!

మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిన కూటమి ప్రభుత్వం..
- చంద్రబాబు దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతుంది.
- ముస్లింలపై చంద్రబాబు చూపిన చిత్తశుద్ధికి ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుంది.
- మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు
-ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్.




**ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ,నవంబర్ 12(క్రైం కౌంటర్ డెస్క్):** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించిందని ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025%-%26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో తొంభై కోట్లు విడుదల చేస్తూ, ఇమామ్, మౌజన్ లకు నెలకు రూ. 15,000 చొప్పున గౌరవ వేతనాలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం 2024 ఏప్రిల్, మే, జూన్ నెలలతోపాటు 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు గౌరవ వేతనాలు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో సద్భావన, ఆధ్యాత్మిక, విలువలను నిలబెట్టడానికి కృషి చేస్తున్న రాష్ట్రంలోని వేలాది ఇమామ్‌లు, మౌజన్ లకు ఇది ఎంతో ఉపశమనం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. మైనార్టీలపై చిత్తశుద్ధి చూపిన చంద్రబాబు నాయుడుకు ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. అలాగే, ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ప్రతి అర్హుడి చేతికి సకాలంలో చేరేలా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్నారని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సామాజిక వర్గాన్ని సమానంగా చూసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు దూర దృష్టి పరిపాలన నైపుణ్యం సమానత్వ నిబద్ధత వల్లే మైనారిటీల అభివృద్ధి జరుగుతుందని మైనారిటీల పథకాలు కొత్త దిశగా సాగుతున్నాయని అన్నారు. మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇమామ్, మౌజ్జిన్ మన ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు.

## ఎపి హెచ్ ఎం ఎల్ కాలనీ రోడ్ శంకుస్థాపన..



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,నవంబర్ 12(క్రైం కౌంటర్ డెస్క్):** ఇబ్రహీంపట్నం కేరళ హొటల్ సమీపంలోని ఎపిహెచ్ఎమ్ఎల్ కాలనీ వాసులకు సరైన రోడ్డు లేక అవస్థలు పడుతున్నారు దింతో కాలనీ వాసులు అందరు కలిసి స్థానిక కౌన్సిలర్ ఉప్పుతల గోపాలరావు కి తెలియజేశారు. ఆయన కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎనిమిది లక్షల సిఆర్డిఏ నిధులతో రోడ్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ మునిసిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, స్థానిక కౌన్సిలర్ లతో కలిసి చర్చించి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు చైర్మన్ చిట్టిబాబు చేస్తున్న అభిరుద్ధి పనుల కు మిక్కిలి సంతోషం తో కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీని ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం




**క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో గుడ్ న్యూస్ అందనుంది. గురువారం ఉదయం 9 గంటలకు ఏపీకి శుభవార్త అందనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా నారా లోకేష్ ఈ విషయాన్ని ప్రకటించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా పలు సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలతో పాటుగా పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించాయి. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులకు సంబంధించి గురువారం ఉదయం మరో కీలక ప్రకటన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్‌తో ఇప్పుడు ఈ విషయంపై చర్చ జరుగుతోంది.

“2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక సంస్థ.. తుపానులా రేపు ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. వారు ఎవరంటే.. పూర్తి వివరాలు రేపు ఉదయం 9 గంటలకు.. వేచి ఉండండి!!” అంటూ నారా లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ‘బిగ్ అన్‌వీల్’ అంటూ చేసిన ఈ పోస్టు చేసిన నారా లోకేష్.. అనే హ్యాష్‌ట్యాగ్స్ జతచేశారు. ఈ నేపథ్యంలో ఏదా కంపెనీ అనే దానిపై నెట్టింట చర్చ జరుగుతోంది. కొంతమంది లులు గ్రూప్ ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. అయితే లులు గ్రూప్ కోసం ఇప్పటికే విశాఖ, విజయవాడలో ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇక్కడ లులు షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయనున్నారు. దీనిపై గత కొంతకాలంగా చర్చ కూడా జరుగుతోంది. దీంతో ఏదా కంపెనీ అంటూ నెటిజనం చర్చించుకుంటున్నారు. నారా లోకేష్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెట్టుబడులు పెట్టబోతోంది? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.మరోవైపు నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖలో భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సును ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సదస్సు ద్వారా లక్ష కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకోవాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో సీఐఐ భాగస్వామ్య సదస్సుపై మంత్రి నారా లోకేష్.. ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన నారా లోకేష్.. కంపెనీలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కారణాలు ఉన్నాయన్నారు. ఒకటి సీఎం చంద్రబాబు అయితే, రెండోది వేగవంతమైన ప్రక్రియ, మూడోది ఎకో సిస్టమ్ అని వివరించారు. ఈ కారణంగానే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు తమ రాష్ట్రాన్ని ఎంచుకున్నాయన్నారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయన్న నారా లోకేష్.. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఏడు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని నారా లోకేష్ అంచనా వేశారు.

## అరకులోయ ఆస్పత్రిలో సెల్ ఫోన్ చోరీ




**క్రైమ్ కౌంటర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ ప్రభుత్వ ఆస్పత్రిలో సెల్ ఫోన్ దొంగతనం కలకలం రేపింది. ఆస్పత్రిలోకి అర్ధరాత్రి సమయంలో ఓ ఆగంతకుడు చొరబడ్డాడు. ఆస్పత్రిలోని రోగులు అందరూ మంచి గాఢ నిద్రలో ఉన్న సమయంలో లోనికి ప్రవేశించాడు. ఓ వార్డులోకి చొరబడిన దుండగుడు.. అందులోని రోగుల మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లాడు. అయితే ఈ వ్యవహారం మొత్తం ఆసుపత్రిలోని సీసీ కెమెరాల్లో రికార్డైంది. దీంతో ఇతగాడి యవ్వారం బయటకు వచ్చింది. మరోవైపు పుటేజీ ఆధారంగా దొంగను గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో స్థానికులు మండిపడుతున్నారు. ఆస్పత్రిలో భద్రతా ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగంతకుడు రాత్రివేళ ఆస్పత్రిలోకి చొరబడి సెల్ ఫోన్ చోరీ చేశాడంటే.. అది భద్రతా సిబ్బంది వైఫల్యమేనని మండిపడుతున్నారు.

మరోవైపు రద్దీ ప్రాంతాల్లో సెల్ ఫోన్లు చోరి చేసి వాటిని విదేశాలకు తరలించే ముఠాలు ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచరిస్తున్నాయని పోలీసులు చెప్తున్నారు. ఇటీవల హైదరాబాద్?లో జరిగిన ఘటనతో ఈ వ్యవహారం, ఇలాంటి దందా తెరపైకి వచ్చింది. డీసీపీ స్థాయి అధికారిపైనే ఇలాంటి దొంగల ముఠా దాడి చేయటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సినిమా థియేటర్లు, బస్టాండులు, రైల్వేస్టేషన్ల వంటి రద్దీ ప్రాంతాల్లో.. మొబైల్ ఫోన్స్ చోరీ చేయడం.. ఆ తర్వాత మోడల్ ఆధారంగా వాటిని విదేశాలకు తరలిస్తున్నట్లు తెలిసింది. చోరీ చేసిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్లను మార్చేసి సూడాన్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సమాచారం. ఆఫ్రికాలోని దక్షిణ సూడాన్ వంటి దేశాలలో ఈ తరహా ఫోన్లను సెకండ్ హ్యాండ్ ఫోన్ల కింద అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. అంతర్యుద్ధం కారణంగా అక్కడ ఇలాంటి ఫోన్లకు డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు పోగొట్టుకున్న, చోరీకి గురైన సెల్ ఫోన్లను రికవరీ చేసేందుకు ఏపీ పోలీసులు పోర్టల్‌తో పాటుగా ఒక ప్రత్యేక చాట్‌బాట్ సేవలను ఉపయోగిస్తున్నారు. వీటి సాయంతో.. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన పని లేకుండానే ఇంట్లో కూర్చొని ఫిర్యాదు చేయవచ్చు. ఒకవేళ ఫోన్ పోగొట్టుకుంటే పోలీసుల అధికారిక వెబ్ సైట్ సందర్శించాలి. అక్కడ మీరు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అలాగే బ్లాక్ చేయడానికి అభ్యర్థన పంపాలి. ఆ తర్వాత వీలైనంత త్వరగా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. దీంతో ఫోన్ రికవరీ చేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

## దేశ భద్రత.. ప్రతి పౌరుడి బాధ్యత:



**క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఢిల్లీలో పేలుడు ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తించింది. ఉగ్రకుట్రలో డాక్టర్ల వంటి వారు కూడా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే పోలీసులు 2900 కిలోల పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పెను ప్రమాదం తప్పిందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. భద్రతా దళాలపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పోలీసులు, నిఘా సంస్థల సిబ్బందిపై ఎక్స్ వేదికగా ప్రశంసలు కురిపించారు. ఎలాంటి పొగడ్తలు ఆశించకుండా నిస్వార్థ సేవ చేస్తుంటారని కీర్తించారు ఎటువంటి గుర్తింపును కోరుకోకుండా పగలు, రాత్రి దేశానికి వారు సేవ చేస్తారని అన్నారు. నిశ్శబ్దంగా వారు చేసుకుపోయే పని వల్ల ఎందరి ప్రాణాలో నిలుస్తున్నాయని కితాబునిచ్చారు. 2,900 కేజీల పేలుడు పదార్థాలు పట్టుబడకపోయి ఉంటే ఏమై ఉండేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు, నిఘా సంస్థలకు దేశ ప్రజలు సర్వత్రా రుణపడి ఉంటారని చెప్పారు. ఉగ్రవాదం దేశమంతటా వ్యాపిస్తోందని డిప్యూటీ సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగరంలో జరిగిన అరెస్టులతో ఐఎస్ఐ భావజాల ప్రేరేపిత ఉగ్రకుట్ర వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఎన్ఐఏ, ఇతర సంస్థలు విజయవంతంగా ఈ ఉగ్ర కుట్రను భగ్నం చేశాయని అన్నారు. జాతీయ భద్రత అనేది కేవలం కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. ఇది ఢిల్లీకే పరిమితమని అనుకోకూడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మొదలు పంచాయతీల వరకూ అందరూ ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యవస్థ ఓ కంచుకోటగా మారాలని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ప్రాంతం, ప్రతి స్కూలు, ప్రతి పోలిస్ స్టేషన్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశం బయటి శత్రువుల నుంచి సాయుధ దళాలు కాపాడుతున్నాయని చెప్పిన పవన్.. దేశాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న అంతర్గత విచ్ఛిన్నకర శక్తుల నుంచి కాపాడేది ఎవరిని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో పౌరులు, ముఖ్యంగా యువత మౌన ప్రేక్షకులుగా ఉండిపోకూడదని హెచ్చరించారు. స్వల్ప విషయాలపై యువత శక్తియుక్తులు వృథా కాకూడదని అన్నారు. మతం, కులం, భాష, ప్రాంతీయ రాజకీయాల వివాదాలపై ప్రజల దృష్టి మళ్లిన సమయంలో భారత దేశ ఆత్మ, సంస్కృతిపై దాడికి బయటి శక్తులు నిరంతరం యత్నిస్తున్నాయని అన్నారు. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అంతిమంగా ప్రతి పౌరుడూ దేశ రక్షణకు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. అంతా భారతీయులం అన్న విషయం, దేశ భద్రతకే తొలి ప్రాధాన్యం అన్న విషయాలు మర్చిపోకూడదని అన్నారు.

# ఉగాదికి పేదల జీవితంలో కొత్త వెలుగు.. 5.90 లక్షల ఇళ్ల సంకల్పం





క్రైమ్ కౌంటర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోంది. వచ్చే ఉగాది నాటికి 5.90 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, నిరుపేద కుటుంబాలకు అందించాలనే లక్ష్యంతో పని జరుగుతోంది. ఈ సంకల్పం పేదల జీవితాల్లో స్థిరత్వం, ఆత్మగౌరవం తీసుకొస్తుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యం.

ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 3 లక్షల కుటుంబాలు తమ కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు స్వయంగా పాల్గొన్నారు. ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన పాలన, పారదర్శకతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం పేదల ముఖాల్లో సంతోషం, ఆశాకిరణాలు నింపింది. ఇల్లు కేవలం నాలుగు గోడల సముదాయం కాదని, అది ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భవిష్యత్తు అని సీఎం చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ దృక్పథంతో ప్రభుత్వం నిరంతరం పని చేస్తోంది. ఈ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ఈ పథకం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం సాధ్యమవుతాయని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ లక్ష్య సాధన కోసం విస్తృతమైన ప్రణాళికలు, సమన్వయంతో ముందుకు సాగుతోంది. వచ్చే ఉగాది నాటికి మరిన్ని కుటుంబాలకు ఇళ్లు అందించడం ద్వారా పేదల జీవితాల్లో కొత్త అధ్యాయం రాయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమం రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి ఊతం ఇస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషి రాష్ట్ర ప్రజల్లో ఆశలను రేకెత్తిస్తోంది.

# టీటీడీ కల్తీ నెయ్యి కుంభకోణం..



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో జరిగిన కల్తీ నెయ్యి కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయ, మత వ్యవస్థలను కుస్తీపడిపోయేలా చేస్తున్నారు. ఈ కేసులో అత్యంత కీలకమైన పరిణామం చోటుచేసుకుంది, ఇది దేవస్థాన నిర్వహణలో జరిగిన అవినీతి ఆరోపణలకు కొత్త మలుపు తిప్పుతోంది. మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. ధర్మారెడ్డి అప్రూవర్ గా మారినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. ఈ మార్పు కేసు దర్యాప్తును మరింత ఊపందుకునేలా చేస్తూ, టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పాత్రకు కూడా కొత్త కోణాన్ని తెచ్చిపెట్టింది. ఈ పరిణామం దేవస్థాన భక్తుల్లో కలిగించిన కలవరాన్ని మరింత పెంచుతూ, అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కు ధర్మారెడ్డి అందించిన వాంగ్మూలం లో అత్యంత కీలకమైన వివరాలు బయటపడ్డాయి. ఈ సమాచారం కేసు దిశానిర్దేశం చేసేందుకు సహాయపడుతూ, అవినీతి జాలాన్ని పూర్తిగా కనుగొనే అవకాశాన్ని సృష్టించింది. ధర్మారెడ్డి తన పాత్రను అంగీకరించడంతో పాటు, ఇతర ముఖ్య అధికారులపై కూడా ఆరోపణలు విసురుతున్నారు. ఈ వాంగ్మూలం ఆధారంగా ఇప్పటికే కొత్త ఆధారాలను సేకరించడంలో పడి ఉంది, ఇది కేసు వేగాన్ని పెంచుతోంది. భక్తులు ఈ డెవలప్మెంట్‌ను ధర్మారెడ్డి 'మార్గదర్శక'గా మారినట్లు చూస్తూ, దేవస్థాన పరిశుద్ధతకు ఇది మంచి సంకేతంగా భావిస్తున్నారు.

మరోవైపు, టీటీడీ బోర్డు మాజీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి మీద పడిన ఒత్తిడి వల్లే కల్తీ నెయ్యి కేసు సంబంధిత అన్ని లావాదేవీలు జరిగాయని ధర్మారెడ్డి తన వాంగ్మూలంలో స్పష్టంగా అంగీకరించారు. సుబ్బారెడ్డి పాత్ర ఈ కేసులో కీలకమైనదిగా ఉండటంతో, ఆయనపై ఇప్పుడు మరింత దృష్టి పడుతోంది. ఒత్తిడి అంటే రాజకీయ ఒత్తిళ్లు, అధికార వ్యవహారాలు లేదా ఇతర చోట్ల నుండి వచ్చిన ఒత్తిళ్లు కావచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రివెలేషన్ సుబ్బారెడ్డి రాజకీయ భవిష్యత్తుకు ముప్పుగా మారుతూ, ఆయన వివరణ కోసం ఆయనను త్వరలో ప్రశ్నించే అవకాశం ఉంది. ఈ అంగీకారం కేసు లోతుల్లోకి వెళ్లి, మరిన్ని రహస్యాలను బయటపెట్టేలా చేస్తోంది.

ఈ కీలక పరిణామం టీటీడీ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనానికి కొత్త మార్గాన్ని సూచిస్తున్నప్పటికీ, భక్తుల్లో ఆందోళనలు తగ్గలేదు. కల్తీ నెయ్యి వంటి పవిత్ర ప్రసాదాలలో అవినీతి జరగడం దేవస్థాన ఇమేజ్‌కు తీవ్ర నష్టం కలిగించింది, ఇప్పుడు ధర్మారెడ్డి వాంగ్మూలం ద్వారా న్యాయం దాదాపు చేతిలోకి వస్తోందని ఆశలు పెరుగుతున్నాయి. దర్యాప్తు ముందుకు సాగుతున్న మధ్యలో, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కేసును దృష్టిలో పెట్టుకుని, దేవస్థాన సంస్కరణలపై చర్చలు జరుపుతోంది. ఈ ఘటన భవిష్యత్తులో ఇలాంటి కుంభకోణాలను నివారించడానికి బలమైన విధానాల అవసరాన్ని తెలియజేస్తోంది, భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని నొక్కి చెబుతోంది.

# 2029 నాటికి ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు



క్రైమ్ కౌంటర్ న్యూస్ : తమది పేదల ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇల్లు లేని పేదలను గుర్తించే ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2029 నాటికి ప్రతి కుటుంబానికి సొంతిల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అంతేకాకుండా పునరుత్పాదక విద్యుత్ కోసం ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి.. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా 17 నెలల్లో ఇళ్లు పూర్తి చేసి.. ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదన్న ముఖ్యమంత్రి.. భవిష్యత్తుకు భద్రత అని అభివర్ణించారు. పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించింది ఎన్టీఆర్ అని అన్నారు. కూడు, గూడు, దుస్తులు.. అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ పుట్టిందని తెలిపారు. మిగతా ఇళ్ల పనులు కూడా పూర్తి చేసి.. ఉగాది నాటికి 5.9 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం (నవంబర్ 11) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపిన సీఎం.. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదేనన్నారు. నా జీవితాశయం ఇదే.. ఇప్పటికే రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తున్నాయన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు ఎక్కడ చదువుకుంటే అక్కడే ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. వర్క్‌ఫ్రం హోమ్ ద్వారా ఇంటి నుంచే పనిచేసుకోవచ్చని తెలిపారు. అలా ఎక్కడి వాళ్లు అక్కడే పనిచేసుకునేలా పరిస్థితులు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. చెరువులకు పునర్వైభవం తెచ్చి.. భూగర్భ జలాలు పెంచడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. కాగా, తన జీవితాశం నదులను అనుసంధానించడమేనన్నారు సీఎం. ఈ మహత్తర ఘట్టం పూర్తైతే.. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి నీళ్లు అందుతాయని చెప్పారు. అయితే తాను ఎప్పుడూ తాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు గుప్పించారు సీఎం చంద్రబాబు. జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఏపీ ఆర్థికంగా దివాళా తీసిందని.. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారన్న సీఎం.. నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజన్ కాదు బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉందన్న లోకేశ్



దేశంలోని ఇతర రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్' ప్రభుత్వం ఉందని, ఇక్కడ 'నమో' పాలన సాగుతోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'నమో' అంటే కేవలం ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమే కాదని... నమో అంటే 'నాయుడు గారు, మోదీ గారు' అని ఆయన సరికొత్త నిర్వచనం ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వం, ప్రధాని మోదీ గారి దార్శనికతతో ఏపీ అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు వివరాలను వెల్లడించేందుకు ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక అజెండా అని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని పునరుద్ఘాటించారు. ఇది కేవలం ఒక లక్ష్యం కాదు, మా యువతకు మేమిచ్చిన ప్రమాణం. దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని ఉపాధి దార్శనికత ఇది. అందుకే మేం రూపొందించే ప్రతి విధానం ఉద్యోగాల సృష్టి చుట్టూనే ఉంటుంద అని వివరించారు. తాను యువగళం పేరుతో 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశానని, ఆ యాత్రలో ఎదురైన అనేక సంఘటనలు తనను తీర్చిదిద్దాయని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "పాదయాత్రలో గంగాధర నెల్లూరులో మోహన అనే మహిళ నన్ను కలిశారు. తన భర్త మద్యానికి బానిసై చనిపోయాడని, తాను రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముతూ ఇద్దరు పిల్లలను పోషిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఏం కావాలని అడిగినప్పుడు, తన పిల్లలకు మంచి ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. ఆ క్షణం నాకు అర్థమైంది, ప్రజలకు కావాల్సింది ఉచితాలు కాదు, గౌరవంగా బతికేందుకు అవసరమైన ఉద్యోగాలు అని. ఆ స్ఫూర్తితోనే ఉద్యోగాల కల్పనను మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా స్వీకరించాం" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. గడిచిన 16 నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్‌కు 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని లోకేశ్ వెల్లడించారు. ఇవి కేవలం ఒప్పంద పత్రాలకు పరిమితమైనవి కావని, వాస్తవ రూపం దాలుస్తున్న ప్రాజెక్టులని స్పష్టం చేశారు. ఉదాహరణకు, దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతున్న ఆర్సెలర్ మిట్టల్‌తో మేం ఎలాంటి ఎంవోయూ చేసుకోలేదు. ఆదిత్య మిట్టల్‌తో ఒకే ఒక్క జూమ్ కాల్ ద్వారా ఆ సంస్థ ఏపీకి వచ్చింది. అలాగే, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వచ్చింది. దేశంలోని టాప్ 10 సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలలో 5 సంస్థలు ఏపీనే ఎంచుకున్నాయి. బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ, ఎన్టీపీసీ రూ.1.65 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాయి అని లోకేశ్ వివరించారు. పెట్టుబడిదారులను ఆకర్షించడానికి తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే విధానాన్ని అనుసరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ రోజుల్లో వ్యాపారంలో వేగం చాలా ముఖ్యం. ఒక్క నెల ఆలస్యమైనా మొత్తం వ్యాపార ప్రణాళిక మారిపోతుంది. అందుకే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు మా వేగాన్ని చూసి ఏపీకి వచ్చాయి. కేవలం ఐటీ రంగమే కాదు, పర్యాటక రంగంలోనూ రాబోయే మూడేళ్లలో 50 వేల హోటల్ గదులను అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని అన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సులో 410 ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, వీటి ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని లోకేశ్ తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరవుతారని తెలిపారు. మొత్తం 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు, 12 అంతర్జాతీయ సంస్థలు, జీ20 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

# చిన్నప్పుడు కూర్చొని గడిపిన సమయం.. పెద్దయ్యాక గుండెకు 'సైలెంట్ బాంబ్'!

బాల్యంలో ఎక్కువసేపు కదలకుండా కూర్చొని గడిపిన పిల్లలు పెద్దవారైన తర్వాత గుండెజబ్బులు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు గురవుతారని యూనివర్సిటీ ఆఫ్ ఈస్టర్న్ ఫిన్‌లాండ్‌కు చెందిన పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ అధ్యయనం, దశాబ్దాల తరబడి పిల్లల జీవనశైలిని పరిశీలించి, సెడెంటరీ లైఫ్‌స్టైల్ యొక్క దీర్ఘకాలిక ప్రభావాలను బయటపెట్టింది. ఆధునిక జీవన విధానాల్లో స్క్రీన్‌ల ముందు గడిపే సమయం పెరగడంతో, పిల్లలు తక్కువగా కదులుతున్నారు. ఇది కేవలం తాత్కాలిక అలసటకు మాత్రమే కాకుండా, జీవితకాలం మొత్తానికి ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ హెచ్చరిక, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాలసీ మేకర్లలో ఆలోచనాత్మక చర్చను రేకెత్తిస్తోంది.

ఈ అధ్యయనం ప్రకారం, బాల్యంలో ఎక్కువ సమయం కూర్చొని గడిపినవారిలో పెద్దయ్యాక గుండెపోటు మరియు పక్షవాతం ముప్పు గణనీయంగా పెరుగుతుంది. పరిశోధకులు 2,000 మంది పైగా పాల్గొన్నవారి డేటాను విశ్లేషించి, సెడెంటరీ బిహేవియర్ మరియు కార్డియోవాస్కులర్ డిసీజెస్ మధ్య బలమైన సంబంధాన్ని కనుగొన్నారు. ఇది కేవలం శారీరక అసౌకర్యానికి మాత్రమే కాకుండా, రక్తనాళాలలో ఫాటీ డిపాజిట్లు పెరగడం, రక్తప్రసరణ అడ్డంకులు వంటి సమస్యలకు దారితీస్తుంది. మరిన్ని ఆసక్తికరంగా, ఈ ప్రభావాలు వయస్సు పెరిగేకొద్దీ మరింత తీవ్రమవుతాయి. ఫలితంగా, ఈ రకమైన జీవనశైలి యొక్క పరిణామాలు యువత్వాన్ని ముందుగా ప్రభావితం చేస్తున్నాయి. బరువు మరియు రక్తపోటు స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, కూర్చొనే సమయం పెరగడంతో గుండెజబ్బు, పక్షవాతం మరియు మొత్తం మరణాల ముప్పు రెండింతలు పెరుగుతుందని అధ్యయనం ఆశ్చర్యకర విషయాలను వెల్లడిస్తోంది. ఇది బహిర్గతం చేస్తుంది, ఆరోగ్య పరీక్షలలో సాధారణ ఫలితాలు వచ్చినా, దాగి ఉన్న ప్రమాదాలు ఉండవచ్చు. కూర్చొని ఉండటం మెటబాలిక్ రేట్‌ను తగ్గిస్తుంది, ఇది రక్తంలో చక్కెర మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను అసమతుల్యం చేస్తుంది. ఈ సూక్ష్మ ప్రభావాలు ఏళ్ల తరబడి సేకరించి, ఆకస్మిక ఆరోగ్య సంక్షోభాలకు దారితీస్తాయి. కాబట్టి, ఆరోగ్యాన్ని కేవలం బరువు లేదా బీపీతో మాత్రమే కొలవకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పరిశోధకులు, పిల్లలను వీలైనంతగా చురుకుగా ఉంచేలా ప్రోత్సహించాలని, ఇది భవిష్యత్ ఆరోగ్యానికి ముఖ్యమైన మార్గదర్శకంగా ఉంటుందని సూచిస్తున్నారు. రోజువారీ 60 నిమిషాలు కనీసం శారీరక కార్యకలాపాలు, ఆటలు లేదా క్రీడల ద్వారా చురుకుదలను పెంచడం ముఖ్యం. తల్లిదండ్రులు, స్కూళ్లు మరియు సమాజం కలిసి, స్క్రీన్ టైమ్‌ను పరిమితం చేసి, ఆఉట్‌డోర్ యాక్టివిటీలను ప్రోత్సహించాలి. ఈ మార్పులు రెండోకొలత రోగాలను తగ్గించి, ఒక ఆరోగ్యకరమైన తరాన్ని సృష్టిస్తాయి. చివరగా, ఈ అధ్యయనం మనల్ని బాల్య జీవనశైలి మార్పుల ద్వారా భవిష్యత్ ముప్పులను నివారించవచ్చని గుర్తుచేస్తోంది.

# యువత భవిష్యత్తును డ్రగ్స్ చేత్స్ దెబ్బకు గురి చేయవద్దు.




ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి అనిత, యువతను గంజాయి మత్తులో మునిగిపోకుండా హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం జీవితాలను పూర్తిగా నాశనం చేస్తుందని, ఇది కేవలం వ్యక్తిగత హాని మాత్రమే కాకుండా సమాజానికి మొత్తం ప్రమాదకరమని స్పష్టం చేశారు. యువకులు తమ భవిష్యత్తును రక్షించుకోవడానికి మార్గదర్శకత్వం అవసరమని, ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డ్రగ్స్ అమ్మకం లేదా వాడకంలో పాల్పడితే, చట్టపరమైన కఠోర శిక్షలు విధిస్తామని వారి మాటలు యువతలో ఆలోచనాత్మకతను రేకెత్తిస్తున్నాయి. రాజకీయ వేదికపై మంత్రి సత్యప్రసాద్, పేదల సెంటు స్థలాలను దుర్వినియోగం చేసుకున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో 'సెంటు పట్టా' పేరుతో ?7,500 కోట్ల దోపిడీ జరిగిందని, ఇది పేదల హక్కులను హర్తాలు చేసినట్టుగా ముగ్గమని వ్యాఖ్యానించారు. ఈ స్థలాలు లభ్యమయ్యేలా చేస్తాని చెప్పుకుని, వాటిని 'జగన్ ప్యాలెన్'లా మలిచారని ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ప్రభుత్వం ఈ ఆరోపణలపై స్పందించాలని, పేదల అధికారాలను కాపాడాలని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం %××ు% క్యాంపస్‌లో 20 ఏళ్ల సృజన్ అనే విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆంధ్రలో షాక్ తలుపింది. కుటుంబం, స్నేహితులు ఈ ట్రాజెడీతో కుంగిపోగా, కారణాలు ఇంకా తెలియకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. అకాడమిక్ ప్రెషర్, మానసిక సమస్యలు లేదా వ్యక్తిగత కష్టాలు దాగి ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, క్యాంపస్‌లలో కౌన్సెలింగ్ సౌకర్యాలు మెరుగుపరచాలని ఈ ఘటన నుంచి పాఠాలు నేర్చుకోవాలని విద్యా వర్గాలు పిలుపునిచ్చాయి. ఈ రోజువారీ సంఘటనలు ఆంధ్ర సమాజంలోని సవాళ్లను ప్రతిబింబిస్తున్నాయి. డ్రగ్స్ వ్యాప్తి నుంచి రాజకీయ ఆరోపణలు, యువత మానసిక ఒత్తిళ్ల వరకు, ప్రభుత్వాలు త్వరిత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. యువత భవిష్యత్తును కాపాడుకోవడానికి సమగ్ర విధానాలు అమలు చేయాలని, పేదల హక్కులు, విద్యార్థుల మద్దతు వ్యవస్థలు బలోపేతం చేయాలని నాయకులు ఆలోచించాలి. ఈ సమస్యలు పరిష్కరించకపోతే, సమాజం మొత్తం ప్రమాదాల్లో పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఏపీలో రూ. 27 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

ఏపీకి భారీ పెట్టుబడులు రానున్నాయి. ఇటీవల అమరావతి సచివాలయంలో జరిగిన 12వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్‌ఐపీబీ) సమావేశంలో.. వివిధ కంపెనీలు సమర్పించిన రూ. 1,01,899 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. తాజాగా అందులో పలు ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు సంబంధించి దాదాపు రూ. 27 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆయా కంపెనీలకు భూముల కేటాయింపు, ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతులు జారీ చేసింది. అంతేకాకుండా రాయితీ ధరలపై భూములు కేటాయించే ప్రతిపాదనలకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కంపెనీల ద్వారా దాదాపు 44 వేల మంది ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా.

క్వార్క్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ విశాఖపట్నంలో రూ. 115 కోట్ల పెట్టుబడితో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ కంపెనీ ద్వారా 2 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ కంపెనీకి ఏపీ ఐటీ, జీసీసీ పాలసీ 4.0 కింద ప్రోత్సాహకాలు, రాయితీలు చెల్లించేందుకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీకి కాపులుప్పాడ దగ్గర ఎకరా రూ. కోటి చొప్పున 4 ఎకరాలను కేటాయించింది. అయితే తొలి దశ కార్యకలాపాల ప్రారంభానికి రెండేళ్ల గడువు విధించింది.

విశాఖపట్నం మధురవాడ దగ్గర రూ. 2,200 కోట్లతో ఐటీ పార్కు అభివృద్ధికి.. విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదనను ఆమోదించింది. ఈ సంస్థ ద్వారా 30 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఆ సంస్థకు ప్రోత్సాహకాలు, రాయితీలు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మధురవాడ ఐటీ హిల్స్‌లో ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,000 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్ సిటీ క్యాంపస్ ఏర్పాటు చేయడానికి 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన 10.29 ఎకరాలను కేటాయించింది. 10 వేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కాగా, లీజు వ్యవధిని 99 ఏళ్లకు పెంచడానికి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



మరోవైపుకర్నూలు జిల్లా ఓర్వకల్లులో రూ. 22,976 కోట్లతో ఇండిచిప్ సెమీకండక్టర్స్ లిమిటెడ్ సంస్థ.. సిలికాన్ కార్బైడ్ డివైజ్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ కంపెనీ అందుబాటులోకి వస్తే.. 1,241 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు అంచనా. ఉపాధి కల్పిస్తున్నందున ఆ కంపెనీకి ప్రోత్సాహకాలను చెల్లించేందుకు అనుమతించింది. ఆ సంస్థకు రూ. 10 లక్షల చొప్పున 150 ఎకరాలు కేటాయించింది. తిరుపతి జిల్లాలోని శ్రీ సిటీలో రూ. 550 కోట్లతో బీఎల్‌డీసీ మోటార్లు, రాగి ట్యూబ్‌ల తయారీ యూనిట్ ఏర్పాటుకు ఎస్‌సీఐసీ వెంచర్స్ ఎల్‌ఎల్‌పీ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు అనుమతులు మంజూరు చేసింది. ఈ కంపెనీ 1,130 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థ పేర్కొంది.

# వేదాల సిద్ధాంతం.. దుఃఖాల మూడు మార్గాలు మరియు మోక్షం యొక్క మార్గం



వేదాలు, మన పురాతన భారతీయ జ్ఞాన గ్రంథాలు, మానవ జీవితంలో పడే కష్టాలను మూడు ప్రధాన రకాలుగా విభజించి, వాటి మూలాలను లోతుగా విశ్లేషిస్తాయి. ఈ వర్గీకరణ మనకు దుఃఖాలను అర్థం చేసుకోవడానికి మాత్రమే కాక, వాటిని అధిగమించడానికి కూడా మార్గదర్శకంగా ఉంటుంది. ప్రతి రకమైనా మన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ప్రతిబింబిస్తుంది, మరియు వీటిని అధిగమించడమేనే మొత్తం వేద సాధనల లక్ష్యం. ఈ మూడు దుఃఖాలు – ఆధ్యాత్మిక, భౌతిక, దైవిక – మనల్ని మోక్షం వైపు నడిపిస్తాయి. వేదాలు ఈ దుఃఖాలను ఒక కథలా కాకుండా, జీవిత సత్యాలుగా చూపిస్తాయి. ఇలా వర్గీకరించడం వల్ల మనం మన కష్టాలను ఎదుర్కొనేలా ధైర్యం పొందుతాము. ఈ ఆర్టికల్‌లో వీటిని వివరంగా చూద్దాం, మరియు మోక్షం యొక్క ఆనందాన్ని అనుభవిద్దాం.

ఆధ్యాత్మిక దుఃఖాలు మొదటి రకం, ఇవి మన లోపలి ప్రపంచం నుండి ఉద్భవిస్తాయి. శరీరంలో కలిగే రోగాలు, మనస్సులో పుట్టే కోపం, కపటం, బద్ధకం వంటి లోపాలు ఈ దుఃఖాలకు కారణం. ఈ రకమైన దుఃఖాలు మనల్ని అంతర్గతంగా బాధపడేస్తాయి, ఎందుకంటే అవి మన ఆత్మ శుద్ధతను పరీక్షిస్తాయి. వేదాలు చెబుతున్నాయి, ఈ దుఃఖాలను ధ్యానం, యోగం, సత్య సాధనల ద్వారా అధిగమించవచ్చు. ఉదాహరణకు, కోపం మనల్ని బంధిస్తుంది, కానీ క్షమాగుణం దాన్ని విముక్తి చేస్తుంది. ఈ దుఃఖాలు మనల్ని మరింత బలపడేస్తాయి, ఎందుకంటే అవి మన ఆత్మను శుద్ధి చేస్తాయి. చివరికి, ఈ అంతర్గత యుద్ధాన్ని గెలిచినవాడే నిజమైన శాంతిని పొందుతాడు.

రెండవ రకమైన ఆధి భౌతిక దుఃఖాలు మన చుట్టూ ఉన్న బాహ్య ప్రపంచం నుండి వస్తాయి, పంచభూతాలు – భూమి, నీరు, అగ్ని, వాయు, ఆకాశం – వాటి ప్రభావంతో మొదలవుతాయి. శత్రువులు, జంతువులు, కీటకాలు వంటి బయటి జీవులు కూడా ఈ దుఃఖాలకు కారణమవుతాయి. ఉదాహరణకు, ఒక భయంకరమైన తుఫాను లేదా విషపూరిత కీటకాల దాడి మన జీవనాన్ని భయపెట్టుతుంది. వేదాలు ఈ దుఃఖాలను భౌతిక ప్రపంచంతో మన సంబంధాన్ని పరీక్షించేలా చూపిస్తాయి. మనం ఈ బాహ్య శక్తులను అర్థం చేసుకుని, స్వాభావికంగా జీవించాలని సలహా ఇస్తాయి. ఈ రకమైన దుఃఖాలు మనల్ని బలవంతంగా మార్చి, జీవితంలో సమతుల్యతను నేర్పుతాయి. చివరగా, ఈ భౌతిక సవాళ్లను ఎదుర్కొనడమే మన ధైర్యాన్ని పెంచుతుంది.

మూడవ రకమైన ఆధి దైవిక దుఃఖాలు ప్రకృతి శక్తులు మరియు దైవిక కారణాల నుండి ఏర్పడతాయి, అతివృష్టి, అనావృష్టి, పిడుగులు, గ్రహబాధలు వంటివి దీనికి ప్రధాన ఉదాహరణలు. ఈ దుఃఖాలు మన చిన్న చిన్న ప్రయత్నాలకు అందుబాటులో లేకపోతాయి, ఎందుకంటే అవి మహా కోస్మిక్ శక్తుల ప్రభావం. వేదాలు ఈ దుఃఖాలను దైవిక క్రమంగా చూస్తూ, మనల్ని భక్తి మరియు సరెన్ను ద్వారా అధిగమించమని చెబుతాయి. ఉదాహరణకు, ఒక భయంకరమైన గ్రహణం మన సమాజాన్ని కుంగదీస్తుంది, కానీ ప్రార్థనలు ఆశను ఇస్తాయి. ఈ రకమైన దుఃఖాలు మనల్ని దైవికతతో ఐక్యపరచుతాయి, మరియు అవి మన జీవితాన్ని గొప్ప స్థాయికి ఎత్తుతాయి. చివరగా, ఈ దైవిక పరీక్షలు మనల్ని మహానుభావులుగా మారుస్తాయి.

వీటి మూడు దుఃఖాలను అధిగమించడమే మోక్షం, అంటే దుఃఖాల నుండి పూర్తి విముక్తి. వేదాలు మోక్షాన్ని ఒక గమ్యంగా చూపిస్తూ, ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే పురుషార్థాల ద్వారా మార్గం చూపిస్తాయి. ఈ మూడు దుఃఖాలను అర్థం చేసుకుని, ఆధ్యాత్మిక శుద్ధి, భౌతిక సమతుల్యత, దైవిక భక్తి ద్వారా మనం మోక్షాన్ని సాధించవచ్చు. మోక్షం అంటే కేవలం దుఃఖాలు లేకపోవడం కాదు, ఆనందాన్ని శాశ్వతంగా అనుభవించడం. ఈ వేద సిద్ధాంతం మన జీవితాన్ని మార్చగలదు, మరియు మనల్ని ఆధ్యాత్మిక యాత్రలో ముందుకు నడిపిస్తుంది.

# నల్లబర్లీ పొగాకు సాగువద్దు



పీసీపల్లి,నవంబరు12:నల్ల బర్లీ పొగాకు సాగుపై నిషేధం ఉన్నందున రబీ సీజన్‌లో పొగాకు సాగుచేసే రైతులు నల్లబర్లీ పొగాకు సాగుచేయవద్దని మండల వ్యవసాయ అధికారి ఎన్.రంగాకృష్ణరైతులకు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని లక్ష్మక్కపల్లి, పిల్లివారిపల్లి గ్రామాల్లో పర్యటించిన ఆయన అక్కడ రైతులు సాగుచేసిన వరి, కంది పైర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ రైతులతో ఆయన మాట్లాడుతూ వరిపైరులో ఆకుచుట్టు పురుగు కనిపిస్తున్నదని దాని నివారణకు లీటరు నీటిలో 2 ఎంఎల్‌ల క్లోరోపైరిపాస్ మందును కలిపి పిచికారీ చేయాలన్నారు.అలాగే వరిపొలంలో దోమపోటును తగ్గించేందుకు ప్రతి 2మీటర్ల దూరానికి 20సెంమీల వెడల్పుతో కాలిబాటను తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.రైతులకు కావాల్సిన ఎరువులు రైతుసేవాకేంద్రాలలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. కావాల్సిన రైతులు ఆర్ఎసకెలలో వీఏఏలను సంప్రదించి తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో షబానా, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలి

ముండ్లమూరు : మండలంలోని పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ పంట ద్వారా పంట నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు అన్నారు. బుధవారం మండలంలోని ఈదర, పూరిమెట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన వరి పంటను సిబ్బందితో కలసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు సాగును పూర్తిగా నిషేధించారని, ఆ పొగాకు సాగు చేసిన రైతులపై చర్యలు తీసుకుంటామన్నారు. తెల్లబరీ సాగు చేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ ప్రతినిధుల వద్ద ఎంవోయూ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వీఏఏలు తిప్పస్వామి, అంజలి, వాలేశ్వరరావు, దద్దాల మూర్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# అలాంటి వారిని ఉరి తీసినా పాపం లేదు.. వైసీపీపై దేవినేని ఫైర్

అమరావతి, నవంబర్ 12: వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు న్యూస్ అందరూ చూస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ ఫైర్ అయ్యారు.

కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

# సినిమా



## 'కాంత' సినిమా వివాదంపై దుల్కర్ సల్మాన్

కాంత సినిమా ప్రమోషన్లలో భాగంగా బుధవారం (నవంబర్ 12) విలేకరుల సమావేశం నిర్వహించారు. హీరో దుల్కర్ సల్మాన్, హీరయిన్ భాగ్యశ్రీ బోర్సే తో పాటు నిర్మాత రానా దగ్గుబాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంత సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ముందుగా రానా దగ్గుబాటి మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఇది కంప్లీట్ గా ఫిక్షనల్ కథ. ఇప్పుడు స్టూడియోలో ఏదైనా జరిగితే ఇమ్మీడియట్ గా అందరికీ తెలిసిపోతుంది. కానీ ఇలాంటి కథలు చాలా జరిగాయి. చాలా తక్కువ మందికి తెలిసేవి. ఆ కాలం నుంచి ఇన్స్పిరేషన్ పొంది రాసిన కథ. ఇది ఒక ఇన్సిడెంట్ అని చెప్పలేం. డార్క్ సైడ్ ఆఫ్ గ్రేట్ పీపుల్ అని చెప్పొచ్చు. ఒక ఇద్దరు గొప్ప వ్యక్తులు వాళ్ళ ఆర్టిస్ట్ బ్రిలియన్స్ కోసం గొడవలు పడిన నేపథ్యం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇది ఎవరి తాత నాన్నల కథ కాదు(నవ్వుతూ). ఈరోజు మద్రాస్ లో సినిమా చూపించేస్తున్నాం. తర్వాత అన్ని క్లియర్ అయిపోతాయి. 50%ం% బ్యాక్ డ్రాప్ ని ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ కాలంలో లిటరేచర్, మ్యూజిక్ కి చాలా ఎక్కువ ప్రాముఖ్యత ఉండేది. ఈరోజు షార్ట్ కాంటెంట్ లో వున్నాం, ఏ మ్యూజిక్ ఏ సాహిత్యమైన ఓకే అన్ని సర్దుకుపోతున్నాం. కానీ ఆ కాలంలో అలా ఉండేది కాదు. పర్ఫెక్షన్ ఉండేది. ఆ టైంలో జరిగిన కథ అంటే తెలియని రొమాన్స్ వస్తుంది. సినిమా మాత్రమే టైం ని రీ క్రియేట్ చేయగలదు. మేము మద్రాస్ నుంచి ఇక్కడికి వచ్చేటప్పుడు ఇక్కడ ఎలాంటి స్టూడియోస్ లేవు. మద్రాస్ లో ఉండే స్టూడియో కల్చర్ గురించి మాట్లాడుతున్నప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. అలాంటి టైంని రీ క్రియేట్ చేయడం చాలా ఎక్సైటింగ్ థింగ్. డైరెక్టర్ సెల్వ ఈ కథని ఫస్ట్ నాకు చెప్పారు. చెప్పిన వెంటనే ఈ కథకు పర్ఫెక్ట్ దుల్కర్ అనుకున్నాం. తర్వాత ఆయన కలవడం జరిగింది. ఈ సినిమాకి సంబంధించిన ప్రతిదీ చాలా కేర్ఫుల్ గా డిజైన్ చేశాం. హ్యాండ్ పెయింటింగ్స్ వేసే వారిని వెతికిమరీ హ్యాండ్ పెయింటింగ్ పోస్టర్స్ ని డిజైన్ చేశాం. ' అని చెప్పుకొచ్చారు.ఇక దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. 'ఇది ఒక ఫిక్షనల్ స్టోరీ. నాకు కథ నచ్చింది. నేను ఇంకేది ఆలోచించలేదు. మీరు సినిమా చూసినప్పుడు కూడా దీన్ని ఒక మంచి కథగానే ఫీలవుతారు మహానటి సినిమాలో సినిమా ఉంటుంది. కానీ ఆ సినిమాకి ఒక రిఫరెన్స్ లేదు. ఈ క్యారెక్టర్ ఎలా చేస్తానని నేను డైరెక్టర్ గారు మాట్లాడుకునేవాళ్లం. ఒక మ్యాజిక్ అయితే జరిగింది. అది మీరు ట్రైలర్ లో చూశారు. రానా సముద్రఖని గారు భాగ్యశ్రీ అందరూ కూడా అద్భుతమైన పెర్ఫార్మర్స్. వీళ్ళ అందరితో కలిసి వర్క్ పనిచేస్తున్నప్పుడు ఒక మ్యాజిక్ క్రియేట్ అయింది. కాంత నా కెరియర్లో చాలా స్పెషల్ ఫిలిం. ఇలాంటి సినిమాలు జీవితంలో ఒకేసారి వస్తాయి. ఇలాంటి ఎక్స్పీరియన్స్ ని మళ్ళీ మళ్ళీ రీ క్రియేట్ చేయలేం. నేను రానా ఈ కథ విన్న వెంటనే కచ్చితంగా సినిమా చేయాలనుకున్నాం ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నాం. ఇందులో ప్రతి క్యారెక్టర్ కి ఒక ఎనర్జీ ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

మాకు చాలా స్పెషల్.. భాగ్యశ్రీని హీరోయిన్ గా తీసుకోవాలని ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు రానా స్పందిస్తూ.. 'అది డైరెక్టర్ సెల్వ ఛాయిస్. దాదాపు ఆరు నెలలు పాటు వెతికాడు. ఫైనల్ గా భాగ్యశ్రీని అనుకున్నాం. భాగ్యశ్రీని మొదటి చూసినప్పుడు చాలా మోడరన్ గా అనిపించింది. ఈ క్యారెక్టర్ కి ఎలా సూట్ అవుతుందో అనుకున్నాం. కానీ దుల్కర్ భాగ్యశ్రీ సీన్ చేసిన తర్వాత పర్ఫెక్ట్ అనిపించింది. భాగ్యశ్రీ ఈ కథకి యాప్ట్. ఇందులో తన పర్ఫార్మెన్స్ చాలా క్లాసిగా ఉంటుంది. ఈ సినిమా మొదలైన పది నిమిషాల తర్వాత మీరు ఆ ప్రపంచంలోకి వెళ్ళిపోతారు. ఇక ఈ సినిమా మాకు చాలా స్పెషల్. మేము సినిమాని జీవితాంతం ప్రేమించే వాళ్ళం.





## తెల్ల ఉల్లిని తేలికగా తీసుకోవద్దండోయ్..

తెల్ల ఉల్లిపాయ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీనిలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో జలుబు, ఫ్లూ వంటి అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయలలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతున్నవారికి మంచి సమస్య నుంచి మంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని క్రోమియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. తెల్ల ఉల్లిపాయల్లో ఉండే క్రోమియం, సల్ఫర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ లేదా ప్రీ-డయాబెటిక్ రోగులకు మితంగా వాడితే చాలా మంచిది.

తెల్ల ఉల్లిపాయలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మంచి మూలం. తెల్ల ఉల్లిపాయలు యాంటీఆక్సిడెంట్లలో కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఎన్నో పోషక విలువలు కలిగివున్న ఉల్లిపాయ విటమిన్లు %జ, దీ%6, ఫోలేట్, పొటాషియం మంచి మూలం. ఇందులోని గుణాలు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, క్వెర్సెటిన్ వంటి మొక్కల సమ్మేళనాలను ఉల్లిపాయలో సమృద్ధిగా ఉంటాయి. తెల్ల ఉల్లిపాయలతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

తెల్ల ఉల్లిపాయలలోని క్వెర్సెటిన్ అనే ఫ్లేవనాయిడ్ రక్తపోటును తగ్గించడంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తెల్ల ఉల్లిపాయలలోని యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టుకు చాలా మేలు చేస్తుంది తెల్ల ఉల్లిపాయ రసం, జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా, చుండ్రు, జుట్టు అకాల నెరసిపోవడాన్ని నివారిస్తుంది. జుట్టును మెరిసేలా చేస్తుంది.




## బరువు తగ్గించే మ్యాజిక్!

మునగాకులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాల్షియం, పొటాషియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. చలికాలంలో ఈ సూప్ తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మునగాకులో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్లు చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తాయి.

ఎముకల బలం: ఇందులో ఉండే కాల్షియం, ఐరన్ ఎముకలను కీళ్లను బలోపేతం చేస్తాయి. చలికాలంలో వచ్చే కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

శోథ నిరోధక శక్తి : మునగాకులో శోథ నిరోధక లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలో దీర్ఘకాలిక మంటను తగ్గించి, అనేక వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

జీర్ణక్రియ మెరుగు: సూప్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

చర్మ ఆరోగ్యం: చలికి చర్మం పొడిబారకుండా, తేమను నిలుపుకోవడానికి అవసరమైన విటమిన్లు ఖనిజాలు మునగాకులో పుష్కలంగా లభిస్తాయి.

బరువు తగ్గించడంలో మునగాకు సూప్ పాత్ర

బరువు తగ్గాలనుకునేవారికి మునగాకు సూప్ ఒక అద్భుతమైన డైట్ ఫుడ్

క్యాలరీలు తక్కువ: మునగాకు సూప్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది కాబట్టి, ఇతర అధిక క్యాలరీల ఆహారాలు తినాలనే కోరిక తగ్గుతుంది.

జీవక్రియ పెంపు: ఈ సూప్ జీవక్రియ రేటును పెంచడానికి సహాయపడుతుంది. పెరిగిన మెటబాలిజం వలన శరీరంలో కొవ్వు త్వరగా కరుగుతుంది.

కొవ్వు నియంత్రణ: మునగాకులో ఉండే కొన్ని సమ్మేళనాలు శరీరంలో కొవ్వు శోషణను అదుపు చేస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

శక్తి పెరుగుదల: శరీరానికి పోషకాలు అందుతాయి కాబట్టి, డల్ అవ్వకుండా రోజంతా ఉత్సాహంగా ఉండడానికి సహాయపడుతుంది.

చలికాలంలో అల్లం, వెల్లుల్లి, కొద్దిగా ఉప్పు మిరియాల పొడి కలిపి తయారుచేసే వేడి వేడి మునగాకు సూప్ తాగడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, అదనపు బరువు తగ్గించుకోవడానికి ఒక అద్భుతమైన మార్గం.

గమనిక: మునగాకు సూప్ ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే. ఇది వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదుబీ ఆరోగ్య సమస్యలు బరువు తగ్గించే ప్రణాళికలో ఉన్నవారు నిపుణుడిని సంప్రదించాలి.

## ఒక్క మ్యాచ్ కూడా ఆడలే..

ఐసీసీ కొత్త వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ జాబితాలో కొన్ని ఆశ్చర్యకరమైన మార్పులు ఉన్నాయి. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 781 పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, పాకిస్తాన్ వెటరన్ బ్యాట్స్‌మన్ బాబర్ అజామ్ తన పేలవమైన ఫామ్ కారణంగా దిగజారాడు. అయితే, ఒక్క మ్యాచ్ కూడా ఆడని విరాట్ కోహ్లీ పైకి ఎగబాకాడు.తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్ తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్ 764 పాయింట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్ 746 పాయింట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. భారత వన్డే జట్టు ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 745 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు.ఇదిలా ఉండగా, విరాట్ కోహ్లీ ఇప్పుడు 725 పాయింట్లతో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ముఖ్యంగా, ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ తర్వాత, అతను ఏ వన్డేలు ఆడలేదు. అతని పాయింట్లు కూడా మారలేదు. అయితే, గత ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉన్న కోహ్లీ ఇప్పుడు ఐదవ స్థానానికి చేరుకున్నాడు.నిజానికి, పేలవమైన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న బాబర్ ఆజం వన్డే ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు దిగజారాడు. 709 రేటింగ్ పాయింట్లతో, బాబర్ ఇప్పుడు ఐదవ స్థానం నుంచి ఏడవ స్థానానికి పడిపోయాడు. అంటే విరాట్‌తో పాటు, శ్రీలంకకు చెందిన చరిత్ అసలంక కూడా ఒక స్థానం ఎగబాకి ఏడవ స్థానం నుంచి ఆరవ స్థానానికి చేరుకున్నాడు.బౌలర్ల వన్డే ర్యాంకింగ్స్‌లో రషీద్ ఖాన్ అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్ రెండవ స్థానంలో ఉన్నాడు. ఇదిలా ఉండగా, ఇంగ్లాండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు.టీం ఇండియా గూగ్లీ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ఏడో స్థానం నుంచి ఆరో స్థానానికి ఎగబాకాడు. ప్రస్తుతం టాప్ 10లో ఉన్న ఏకైక భారత బౌలర్ కుల్దీప్ యాదవ్. అతని తర్వాత రవీంద్ర జడేజా 13వ స్థానంలో, మహమ్మద్ సిరాజ్ 16వ స్థానంలో ఉన్నారు.



## మీ సొంత గడ్డపై మీకే చుక్కలు చూపిస్తాం..

ఆరు సంవత్సరాల నిరీక్షణ తర్వాత, కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో టెస్ట్ క్రికెట్ తిరిగి పునరాగమనం చేస్తోంది. నవంబర్ 14, శుక్రవారం ఈ చారిత్రాత్మక మైదానంలో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. అలాగే, 15 సంవత్సరాల తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో టీమిండియా సులభంగా గెలిచింది. కానీ ఈసారి అది అంత సులభం కాదని తెలుస్తోంది. సిరీస్ ప్రారంభానికి ముందు దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టులో భారత సంతతికి చెందిన స్పిన్నర్ కేశవ్ మహారాజ్ చేసిన ప్రకటన దీనికి కారణం.భారత్‌ను ఓడించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం..

నిజానికి, దక్షిణాఫ్రికా 15 సంవత్సరాలుగా భారతదేశంలో టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. కాబట్టి, సౌతాఫ్రికా జట్టు ప్రముఖ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ప్రకటన దక్షిణాఫ్రికా జట్టు ఈ పర్యటనను విజయంతో ప్రారంభించాలనే ఉద్దేశ్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ సిరీస్ గురించి మహారాజ్ మాట్లాడుతూ, 'మా జట్టు భారతదేశంలో భారత జట్టును ఓడించాలని నిజంగా ఎదురుచూస్తోంది. ఇది బహుశా అత్యంత కఠినమైన పర్యటనలలో ఒకటి. ఇది మా అతిపెద్ద టెస్ట్ సిరీస్‌లలో ఒకటి అని మేం భావిస్తున్నాం. మమ్మల్ని మేం అంచనా వేసుకోవడానికి ఇది మంచి అవకాశం అవుతుంది. మేం ఎక్కడ ఉన్నామో తెలుసుకోవడానికి ఇది మాకు అవకాశం ఇస్తుందని తెలిపాడు.

స్పిన్ బౌలర్లకు సహాయం..

"మేం ఉపఖండంలోని ఇతర ప్రాంతాలలో గెలవడం ప్రారంభించాం. భారతదేశంలో నిజంగా గెలవాలనే బలమైన ఆకలి, కోరిక మా జట్టులో ఉంది. పాకిస్తాన్‌లో మేం చూసినట్లుగా ఇక్కడి పరిస్థితులు స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటాయని నేను అనుకోను. వికెట్లు బాగుంటాయని నేను భావిస్తున్నాను. ఆట ముందుకు సాగుతున్న కొద్దీ స్పిన్ బౌలర్లకు సహాయం చేస్తుందని నేను భావిస్తున్నాను. మనం చూడగలిగినట్లుగా, భారతదేశం బహుశా సాంప్రదాయ టెస్ట్ వికెట్‌ను ఇష్టపడుతుంది. వెస్టిండీస్, ఇండియా సిరీస్‌లను చూసినట్లయితే, ఆ సిరీస్ కోసం మంచి వికెట్లు సిద్ధం చేస్తుంటారు. మ్యాచ్‌లు నాల్గవ, ఐదవ రోజులోకి వెళ్ళాయి. కాబట్టి, వికెట్ల విధానం మారుతోందని నేను నమ్ముతున్నాను" అంటూ చెప్పుకొచ్చాడు."భారత జట్టు పరివర్తన కాలంలో కూడా మంచి పురోగతి సాధించింది. వెస్టిండీస్ సిరీస్‌లో మనం చూసినట్లుగా వారు మంచి వికెట్లపై ఆడటం ఆనందిస్తారని నేను భావిస్తున్నాను. పాకిస్తాన్‌లో జరిగిన రెండో టెస్ట్‌లో మేం బాగా రాణించాం. ఆ ఊపును కొనసాగించడానికి మేం ప్రయత్నిస్తాం. టాస్ ఫలితం ఏమైనప్పటికీ, మ్యాచ్‌ను మాకు అనుకూలంగా తీసుకునే ఏ అవకాశాన్ని మేం వదులుకోం" అని కేశవ్ మహారాజ్ అన్నారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.